



# రాజధాని వార్తలు

## RAJADHANI VARTALU

పాఠకులకు, ఏజెంట్లకు, ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు రాజధాని వార్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు

అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 200, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 గురువారం, 04-01-2024

9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015


## నూతన సంవత్సర శుభాకాంక్షలు...

**మీ అందరి జీవితాలు ఆనందం.. ఆరోగ్యం..ఆర్థికాభివద్ధితో వెల్లివిరియాలని రాజధాని వార్తలు ఆకాంక్షిస్తోంది.**

మనం మన జీవితంలో అనుభవించే ప్రతి క్షణం కొత్తదే. అయితే ప్రతి కొత్త రోజునూ మనం ఆస్వాదించలేము కాబట్టి ఒక ప్రమాణికమైన సమయాన్ని ఏర్పాటు చేసుకొని సెలబ్రేట్ చేసుకుంటున్నాం. అదే న్యూ ఇయర్... ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు ఈ పద్దతినే పాటిస్తున్నాయి. కొత్త ఏడాది సందర్భంగా మనం ఆరోగ్యకరమైన తీర్మానాలు తీసుకుందాం.

అందులో మొదటిది మన మనస్సు లేదా హదయాన్ని ద్వేషం, అసూయ, అసహనం వంటి వాటికి దూరంగా ఉంచుదాం. ఎందుకంటే మన మనస్సు డస్ట్ బిన్ కాదుకదా.. ప్రశాంతత, ప్రేమాభిమానాలు, ఆనందం, ఆప్యాయత వంటి అత్యున్నత గుణాలతో నింపుదాం..

ధనికుడైనా, నిరుపేద కైనా ప్రకృతి ప్రసాదించింది రోజుకు 24 గంటలే.. వాటిని మనం ఉపయోగించుకునే తీరును బట్టి జీవితంలో మనం చేరుకునే విజయ శిఖరాలుంటాయి. రోజును మూడు సమాన భాగాలు చేస్తే 8 గంటలు చొప్పున వస్తాయి. అదే 8%w + 8%f + 8%s ఫార్ములా...

మొదటి ఎనిమిది గంటలు పనికోసం అంటే మన వృత్తి .. లేదా ఉద్యోగాల కోసం కేటాయించాలి. పనే జీవితంగా చేసుకుంటే గుండె తీవ్ర వత్తిడికి గురవుతుంది. కండరాలు, మెదడు సహజ చురుకుదన్నాన్ని కోల్పోయి క్వాలిటీ వర్క్ ను అందించలేం.. సరికదా.. అనారోగ్యాలకు గురవుతాం... అధిక పనిగంటలు, వత్తిడితో కూడిన పని వల్లే యువత ఆకస్మిక గుండెపోటుకు గురవుతుందని వైద్యులు చెబుతున్నారు. కాబట్టి... తస్మాత్ జాగ్రత్త...

మరో 8 గంటలు ఫ్యామిలీ అంటే కుటుంబం కోసం కేటాయించాలి.. ప్రస్తుత ప్రపంచంలో కుటుంబానికి సమయం కేటాయించక పోవడంతో అనేక కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయి. వాటిని నివారించాలంటే ప్రతిరోజు కుటుంబానికి కొంత సమయం వెచ్చించాలి. అప్పుడే అపార్థాలు తొలగి, అప్యాయతలు, కుటుంబ అనుబంధాలు పెరుగుతాయి. అప్పుడు మనం ఎటువంటి పరిస్థితుల్లో ఉన్నా.. వారి నుంచి వచ్చే సపోర్టుతో దేన్నయినా సాధించగలం..

తప్పనిసరిగా 8 గంటలు నిద్రపోవాలి. నిద్రతోనే మనం రీఛార్జ్ అవుతాం... శరీరంలోని అన్ని అవయవాలు విశ్రాంతి తీసుకొని పనితీరును మెరుగు పరచుకుంటాయి. పడుకునేటప్పటికి అర్థరాత్రి దాటుతోంది. నిద్రపట్టే సమయానికి లేవాల్సి వస్తోందని.. సోషల్ మీడియా వ్యసనపరులు వాపోతున్నారు. వీరి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. దీని నుంచి విముక్తి పోందాలంటే ..మన నిద్రే మన ఆరోగ్యం అనేది ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి.

బాధ్యతలు, బంధాలు, సంపాదనల మధ్య సమతుల్యతను పాటిస్తే .. జీవితాన్ని ఎంజాయ్ చేయగలం. మనం సంతోషంగా ఉంటే... కుటుంబానికి సంతోషాన్ని పంచగలం.. కుటుంబాలు సంతోషంగా ఉంటే సమాజం సంతోషంగా ఉంటుంది. లోకాః సమస్తా సుఖినోభవంతు..


పి. హుస్సేన్ ఖాన్, యమ్.యస్.సి
ఎడిటర్, రాజధాని వార్తలు, వాట్సాప్: 9440662699





## పియం జన్‌మన్ కార్యక్రమం..

**రాజధాని వార్తలు, అమరావతి:** దేశ వ్యాప్తంగా ఆదివాసీ,మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజలు ప్రత్యేకంగా వనరబుల్ ట్రైబల్ గ్రూపులు(PVTGs) సంక్షేమం కోసం గత నవంబరులో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రారంభించిన జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ పథకం(PM JANMAN) అమలుపై మంగళవారం ఢిల్లీ నుండి కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల తో వీడియో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా కేబినెట్ కార్యదర్శి మాట్లాడుతూ పియం జన్ మన్ యోజన 2023ను జారండ్ రాష్ట్రంలోని ఖుంటి జిల్లాలో బిర్సా ముండా జన్మదినోత్సవం సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గిరిజన సంఘం ప్రజల కోసం ఈపథకాన్ని ప్రారంభించారన్నారు.ఈ పథకం ద్వారా గిరిజన మరీ ముఖ్యంగా పర్టిక్యులర్లీ వనరబుల్ ట్రైబల్ గ్రూపులు(పివిటిజి)వర్గాల ప్రజల సంక్షేమం తోపాటు వారికి గృహనిర్మాణం,మరుగుదొడ్ల ప్రయోజనం,పింఛను ప్రయోజనం వంటి వివిధ రకాల సౌకర్యాలు కల్పించాల్సి ఉందన్నారు.ఇతర వెనుకబడిన తరగతుల మాదిరిగానే గిరిజన సంఘంలో కూడా వెనుకబడిన గిరిజనులు ఉన్నారని వీరిని ఎవరూ అంతగా పట్టించుకోరని అందుకే గిరిజనుల సంక్షేమం కోసం ఈకార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు.

మూడేళ్ళ కాలంలో అనగా 2023-24 నుండి 2025-26 వరకూ ఈకార్యక్రమాన్ని అమలు చేసేందుకు 24వేల 104 కోట్ల రూ.లను కేటాయించగా దీనిలో కేంద్రం వాటాగా 15వేల 336 కోట్లు,రాష్ట్రాల వాటాగా 8వేల 768 కోట్లు ఖర్చు చేయాల్సి ఉందని అన్నారు.దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 75 పివిటిజిలకు సంబంధించి 28 లక్షల మంది



జనాభాకు లబ్ది కలిగించాల్సి ఉందని పేర్కొన్నారు.

వివిధ ఆదివాసీ ప్రాంతాలు,పివిటిజిల్లోని వారికి మిషన్ మోడ్ లో వివిధ కేంద్ర,రాష్ట్ర పథకాల ద్వారా పక్కా ఇళ్ళ నిర్మాణం,రహదార్ల అభివృద్ధి,మొబైల్ మెడికల్ యూనిట్లు ద్వారా ఆరోగ్య పరిరక్షణ,వసతి గృహాలకు రన్నింగ్ వాటర్ సౌకర్యం కల్పించడం,ప్రతి ఇంటికి విద్యుత్ సౌకర్యం,ప్రతి ఇంటికీ పైపు ద్వారా తాగునీటి సరఫరా,కమ్యునిటీ వాటర్ సప్లై,అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం,మల్టీ పర్పస్ కేంద్రాల ఏర్పాటు,సోలార్ వీధి దీపాలు,మొబైల్ టవర్ల ఏర్పాటు, ఒకేషనల్ విద్యా కేంద్రాలు ఏర్పాటు ద్వారా వారికి నైపుణ్య శిక్షణ వంటివి కల్పించాల్సి ఉందని కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ సిఎస్ లకు సూచించారు.అలాగే ఆధార్ కార్డు,పియం గరీభ్ కళ్యాణ్ యోజన,పియం ఉజ్వల యోజన,ఆయుష్ మాన్ భారత్ కార్డులు పంపిణీ,పియం కిసాన్ సమ్మాన్ నిధి యోజన,కిసాన్ క్రెడిట్ కార్డు,పియం జన్ ధన్ యోజన,పియం జీవన్ జ్యోతి బీమా యోజన,పియం సురక్షా బీమా యోజన,పెన్షన్ యోజన,పియం విశ్వకర్మ,సుకన్య సమృద్ధి యోజన,పియం మాతృవందన యోజన,పియం సురక్షిత్ మైత్రీయ అభియాన్,పియం నేషనల్ డయాలసిస్ ప్రోగ్రామ్,సికిల్ సెల్ మిషన్,నేషనల్ టిబి ఎరాడికేషన్ ప్రోగ్రామ్ కార్డుల పంపిణీ, ఆయా పథకాల కింద లబ్ది కలిగించడం చేయాల్సి ఉంటుందని తెలిపారు.ఇందుకుగాను 11 వివిధ లైన్ డిపార్టుమెంట్లు అనగా పిఆర్ అండ్ ఆర్డీ,హౌసింగ్,వైద్య ఆరోగ్యం,విద్య,ఇంధన, గ్రామీణ నీటి సరఫరా,మహిళా శిశు సంక్షేమం,గిరిజన సంక్షేమం,ఐటిఅండ్ సి,నైపుణ్య శిక్షణ విభాగాలు ఇంటర్వెన్షన్ తో ఆయా సౌకర్యాలను కల్పించాల్సి ఉంటుందని అన్నారు.

ఈకార్యక్రమంపై ఇప్పటికే ఇటీవల జరిగిన సిఎస్ ల సమావేశంలో కూలంకుషంగా చర్చించడం జరిగిందని కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ గుర్తు చేశారు.ఈనెల15వ తేదీన ప్రధాని నరేంద్ర మోడి వర్చువల్ గా టూవే ఇంటరాక్షన్ కింద పివిటిజి గ్రూపుల లబ్దిదారులతో మాట్లాడ నుండగా ఎపిలోని అల్లూరి సీతారామరాజు జిల్లా కొత్త బల్లుగుడ,పాత బల్లుగుడ ఆవాసాలకు చెందిన ఆదివాసీలతో మాట్లాడతారని చెప్పారు.ఈకార్యక్రమం అమలుకు జాతీయ స్థాయిలో కేంద్ర గిరిజన సంక్షేమ మంత్రి అధ్యక్షతన సెంట్రల్ హైపవర్ కమిటీ,రాష్ట్ర స్థాయిలో సిఎస్ అధ్యక్షతన అపెక్సు కమిటీ,జిల్లా స్థాయిలో జిల్లా కలక్టర్ అధ్యక్షతన జిల్లా కమిటీ,బ్లాకు స్థాయిలో బిడిఓ/ఎండిఓ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ తెలిపారు.

అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి ఈఅంశంపై అధికారులతో సమీక్షిస్తూ రాష్ట్రంలో 8 జిల్లాల్లోని 3526 పివిటిజి ఆవాసాల్లోని లక్షా 13వేల 866 కుటుంబాల్లో 4లక్షల 37వేల 447 మంది పివిటిజి జనాభా ఉన్నారని పేర్కొన్నారు.వారిలో ముఖ్యంగా కొండ సవర,కొండరెడ్డి,కుటియా ఖాండ్,డోంగ్రీయా ఖాండ్,చెంచు,బోడో గదబ,గుటాబ్ గదబ,పోరెంగి పోర్జా,ఖాండ్ పోర్జా,బోండో పోర్జా,కోలం వంటి తెగల జనభా ఉందని తెలిపారు.వారందరికీ గిరిజన సంక్షేమశాఖ,గృహ నిర్మాణ,విద్యా,వైద్య,స్త్రీశిశు సంక్షేమం,పిఆర్ అండ్ ఆర్డీ,వ్యవసాయ,రక్షిత మంచినీటి సరఫరా,ఇంధన,నైపుణ్య శిక్షణ విభాగాల ద్వారా వివిధ పథకాలు లబ్ది మిషన్ మోడ్ లో పూర్తి స్థాయిలో సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల కార్యదర్శులను సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు.

ఈవీడియో సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కె.విజయానంద్,బి.రాజశేఖర్, యం.టి.కృష్ణబాబు,గోపాల కృష్ణ ద్వివేది,ముఖ్య కార్యదర్శులు ప్రవీణ్ ప్రకాశ్,జి.జయలక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే,స్కిల్ డెవలప్మెంట్,పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్,గృహనిర్మాణ సంస్థ ఎండి లక్ష్మీ షా,డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ జె.వెంకట మురళి,పిఆర్ అండ్ఆర్డీ, ఆరడబ్ల్యుఎస్ ఇఎన్సిలు బాలూ నాయక్,కృష్ణా రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

### మత్స్యకారులకు మెరుగైన జీవనోపాధికి కేంద్ర ప్రభుత్వం కృషి కేంద్ర మంత్రి - రూపాలా

**● మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ దృష్టికి తీసికెళ్లి పరిష్కరిస్తామని, జీవనోపాధి మెరుగుపర్చడానికి కృషి చేస్తామని కేంద్ర మత్స్యకార, పశు సంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాలా హామీ ఇచ్చారు.**

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్** మచిలీపట్నం: సాగర్ పరిక్రమ - ప్రోగ్రాం ఫేజ్ - 10 లో భాగంగా కృష్ణా జిల్లా మచిలీపట్నం గిలకలదిండి ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న హార్బర్ నిర్మాణ ప్రాంతానికి మంగళవారం సాయంత్రం ఆయన చేరుకొన్నారు.దశలవారీగా అభివృద్ధి చెందుతున్న ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి పురోగతిని ఆయన పరిశీలించారు. స్థానిక మత్స్యకారులు ఘన స్వాగతం పలికారు. హార్బర్ ప్రాంగణ ఆవరణలో మత్స్యకారులతో కేంద్ర మంత్రి ముఖాముఖి నిర్వహించారు.

తొలుత ఆయన పిఎమ్ఎమ్ఎస్‌వై పథకం కింద ఇద్దరు ఎస్సీ లబ్దిదారులకు, ఒక ఎస్టీ లబ్ధిదారునికి పంపిణీ చేయబడిన 4 చక్రాల మూడు నంబర్లు (2 లైవ్ ఫిష్ ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్ , ఒక ఇన్సులేటెడ్ వెహికల్) పిఎమ్ఎమ్ఎస్‌వై పథకం కింద 3-వీలర్ (అనుకూలీకరించిన ఆటో) ఒకటి లబ్ధిదారునికి పంపిణీ చేశారు.అలాగే పిఎమ్ఎమ్ఎస్‌వై కింద ఫిష్ ఆంధ్రా మినీ ఫిష్ రిటైల్ అవుట్‌లెట్లను గ్రౌండింగ్ చేయడానికి మంజూరు ప్రక్రియలు నలుగురు లబ్ధిదారులకు కేంద్ర మంత్రి పంపిణీ చేశారు. అనంతరం కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా మాట్లాడుతూ.. మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి గల అవకాశాలను అంచనా వేసేందుకు తమిళనాడు, గోవా, మహారాష్ట్రలో పర్యటించి 2024 జనవరి 1 వ తేదీ ,నుండి 6వ తేదీ వరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో,ఎం ఎం ఎస్ వై స్కీమ్‌లపై ప్రచారంతో పాటు రైతుల మాదిరిగానే మత్స్యకారులకు కూడా కిసాన్ క్రెడిట్ కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు డిల్లీలో కాకుండా మీ ముందు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని మత్స్యకారులను ఉద్దేశించి అన్నారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం మత్స్యకారులకు రాయితీ రుణాల చెక్కులు అందజేశారు అనంతరం నూతన సంవత్సర కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా 50 శాతం సబ్సిడీతో కూడిన రెండు ఐచర్ వాహనాలను, ఫిషాంధ్ర ఒక మొబైల్ ఆటో, రెండు మోపెడ్లను లబ్ధిదారులకు అందించడం జరిగింది. 30 లక్షల రూపాయల విలువచేసే కిసాన్ క్రెడిట్ కార్డులను మత్స్యకారులకు అందించారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ ద్వారా మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రత్యేక బడ్జెట్ను కేటాయించిందని 20 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ ఉందని, రానున్న కాలంలో దానిని రెండు రెట్లు పెంచే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ సూచనప్రాయంగా అంగీకరించారని తెలిపారు.

మత్స్యకారుల సంక్షేమానికి అవసరమైన పథకాలను, సహాయ సహకారాలు ప్రధాని నరేంద్ర మోడీ నిరంతరం దేశవ్యాప్తంగా ఉన్న ఎనిమిది కోట్ల మత్స్యకారులకు అందించడానికి సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. మత్స్యకార వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆక్వా రంగంలో సమస్యలపై కేంద్ర మంత్రికి గాదె నారాయణ, విష్ణు, అవనిగడ్డ రవీంద్రబాబు తదితరులు తమ ఇబ్బందులు తెలిపారు. ఆక్వా పరిశ్రమలో మేతల ధరలు తగ్గించాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. మత్స్యకారుల్లో విద్యావంతులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, సముద్రంలో బోట్లు మునిగితే బీమా చెల్లించాలని, బోట్లు, వలలు, ఇంజన్ కు వేర్వేరుగా సబ్సిడీ ఇవ్వాలని, కేసీసీ రుణాన్ని రూ.1.60 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచాలని మత్స్యకారులు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా దంపతులు, రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్ రావు, ఏపీ మత్స్యశాఖ కమిషనర్ కె.కన్నబాబు, జాయింట్ సెక్రటరీ నీతూ ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ సంజయ్ పాండే, జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, డాక్టర్ ఎల్ ఎన్ మూర్తి, ఎఫ్ డి సి ఆంటోనీ జేవియర్, వి. శ్రీనివాసరావు, డైరెక్టర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిషరీస్, డిప్యూటీ కన్సల్టెంట్, ఫిషరీస్ విభాగం,డాక్టర్ సంజయ్ పాండే , కృష్ణాజిల్లా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ ఎన్. శ్రీనివాస రావు,ఆర్డీవో ఎం.వాణి , తదితరులతో పాటు తీర ప్రాంతాల్లోని మత్స్యకారులు, ఎఫ్ఎఫ్‌పిఓలు, ఆక్వా రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఉచిత బీమా

**● విదేశాల్లో చదువుకుంటున్న ఏపీ విద్యార్థులు ఏపీ ప్రభుత్వరంగ సంస్థ ఏపీఎన్ఆర్టీఎస్ అందిస్తున్న ఉచిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి మరియు నిశ్చింతగా చదువుకోండి**

**రాజధాని వార్తలు, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ సంస్థ ఏపీఎన్ఆర్టీఎస్ (APNRTS) గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి మార్గదర్శకత్వంలో, ఏపీఎన్ఆర్టీఎస్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులకు అనేక సేవలను అందిస్తోంది.

ఇందులో ఒకటి ముఖ్యమైన ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకం. విదేశాల్లో విద్యనభ్యసిస్తున్న ఏపీ విద్యార్థులు, విదేశాల్లో పనిచేసే వారు ఈ ప్రవాసాంధ్ర భరోసా బీమాలో నమోదు చేసుకోవచ్చు. అయితే రాష్ట్ర ప్రభుత్వం విదేశాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు పూర్తిగా ఉచితంగా బీమాలో నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించింది. ఈ అవకాశం 15 జనవరి 2024 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. జనవరి 15 తర్వాత బీమా ప్రీమియం పెరిగి, ప్రయోజనాలు తగ్గే అవకాశం ఉన్నందున వెంటనే నమోదు చేసుకోగలరు. (ఇంతకుముందు సంవత్సరానికి రూ.180 ల ప్రీమియంగా ఉండేది).

లక్షలు ఖర్చుపెట్టి తల్లిదండ్రులు వారి పిల్లలను విదేశీ విద్యకు పంపుతున్నారు. అలా వెళ్ళిన ఎంతో మంది విద్యార్థులకు మరియు వారి కుటుంబానికి ఈ పథకం ఒక భరోసా. ఈ మధ్యకాలంలో మనం పత్రికల్లో, టీవీల్లో, సామాజిక మాధ్యమాల్లో చూస్తున్నాము... విద్యార్థులు సరదాగా బయటకు వెళ్లినప్పుడు, విహారయాత్రలకు వెళ్ళినప్పుడు అనుకోకుండా ప్రమాదాలకు గురవ్వడం అత్యంత బాధాకరం. ఈ బీమా లో నమోదు చేసుకోవడం వలన హఠాత్తుగా అనుకోని పరిణామాలు జరిగినప్పుడు వారి కుటుంబానికి ఇది ఆర్థికంగా ఆసరాగా ఉంటుంది.

విద్యార్థులు, లేదంటే వారి తరఫున వారి పేరు మీద తల్లిదండ్రులు ఆలస్యం చేయకుండా ప్రవాసాంధ్ర భరోసా బీమా లో ఉచితంగా నమోదు చేసుకోమని ఏపీఎన్ఆర్టీ సొసైటీ అధ్యక్షులు శ్రీ వెంకట్ ఎస్. మేడపాటి కోరారు. ఈ పథకం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు.

### ఈ బీమా వలన ముఖ్య ప్రయోజనాలు

1. బీమా తీసుకున్న వ్యక్తి ప్రమాదం వలన మరణించినా, శాశ్వత అంగవైకల్యం కలిగినా రూ. 10 లక్షల ఆర్థిక సహాయం
2. ప్రమాదం వలన సంభవించే గాయాలు, అనారోగ్యం చికిత్సకు అయ్యే హాస్పిటల్ ఖర్చులకు రూ. 1లక్ష వరకు చెల్లింపు
3. ప్రమాదం/అస్వస్థతకు గురై చదువు కొనసాగించడానికి అనర్హుడిగా గుర్తించినట్లైతే, స్వదేశం వచ్చేందుకు సాధారణ తరగతి విమాన ఛార్జీల చెల్లింపు ...

### ఇవే కాకుండా మరెన్నో ప్రయోజనాలు

ప్రవాసాంధ్ర భరోసా బీమా నందు నమోదు కొరకు APNRTS 24/7 హెల్ప్‌లైన్ 091-863-2340678బీ 091 85000 27678 (వాట్సప్) ను సంప్రదించండి మరియు వెబ్ సైట్-బీమా పేజి https://www.apnrts.ap.gov.in/index.php/home/insurance_new లో లాగిన్ అవ్వండి. లేదా insurance@apnrts.com; helpline@apnrts.com కు ఇమెయిల్ చేయండి.

ఏపీఎన్ఆర్టీఎస్ అందించే వివిధ సేవలు, అప్డేట్స్ కొరకు https://www.apnrts.ap.gov.in/ ని సందర్శించండి.

త్వరితగతిన నమోదు చేసుకోండి.... నిశ్చింతగా చదువుకోండి

-చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
ఏపీఎన్ఆర్టీఎస్


BUY /SELL
RAJADHANI
AMARAVATI
PLOTS
9440662699

# నెయ్యి... గసాలు మరికొన్నింటిపై నిషేధం..

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** భారతదేశంలో ఎంతోమంది ప్రజలు ఇష్టంగా తినే 7 ఆహారాలను ఇతర దేశాల్లో నిషేధించబడ్డాయి. వాటిలో నెయ్యి కూడా ఉండటం ఆశ్చర్యం కలిగిస్తోంది.

### నెయ్యి..

ఇండియాలో ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఉపయోగించే నెయ్యిని అమెరికాలో నిషేధించారు. ఎందుకంటే నెయ్యి తింటే ఊబకాయం, గుండెపోటుకు కారణమవుతుందనే ఆందోళనల కారణంగా ఈ నిర్ణయం తీసుకోబడింది.

### గసగసాలు..

భారతీయ వంటకాల్లో గసగసాలు ప్రధానమైనవి. వీటిలో ఎక్స్పెక్టోరెంట్, సిమల్సేంట్ (నయం చేసే గుణాలు) గుణాలు కలిగి ఉంటాయి. గసగసాలు శ్వాస సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. అలాగే దగ్గు, ఆస్తమాను తగ్గిస్తాయి. గుండె సమస్యతో బాధపడుతున్న వారికైతే ఈ గసగసాలు మంచి ఫుడ్‌గా చెప్పుకోవచ్చు. అయితే వీటిని సింగపూర్, అరబ్ దేశాలు , ఇంకా తైవాన్‌లలో నిషేధించారు.

### చ్యవనప్రాష్..

ప్రముఖ భారతీయ ఆయుర్వేద సప్లిమెంట్ చ్యవన్‌ప్రాష్‌ను కెనడాలో 2005 నుంచే వాడకూడదని నిర్ణయం తీసుకున్నారు. ఎందుకంటే చ్యవనప్రాష్‌లో సీసం, పాదరసం అధిక స్థాయిలో ఉంటుంది.

### సమోస..

మన ఇండియన్స్ సమోసను ఎంత ఇష్టంగా తింటారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. రోడ్ సైడ్ సమోస బండి ఎక్కడ కనిపించినా లాగేస్తుంటారు. ఈవెనింగ్ స్నాక్స్‌గా సమోస తీసుకునే వారే ఎక్కువమంది ఉంటారు. అయితే ఈ రుచికరమైన చిరుతిండిని సోమాలియాలో నిషేధించబడింది.

### జెల్లీ కప్పులు..

జెల్లీ కప్పులను చిన్నపిల్లలు ఎక్కువగా తింటుంటారు. ప్రస్తుత రోజుల్లో చిన్నా, పెద్దా తేడా లేకుండా వీటికి తింటున్నారు. కానీ ఈ జెల్లీ కప్పులను ఆస్ట్రేలియాలో అస్సలు అనుమతించరు. ఇవి తింటే పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అక్కడున్న ఆరోగ్య నిపుణులు జెల్లీ కప్పులను నిషేంధించారు.

### కెచప్..

ఎగ్ పఫ్, కర్రీ పఫ్ లాంటి చిరుతిండుల్లో టమాట సాస్ లేనిది భారతీయులు అస్సలు తినరు. అయితే ఈ కెచప్‌ను ఫ్రాన్స్‌లో నిషేధించబడింది.

### కబాబ్స్..

భారతదేశంలో కబాబ్స్‌ను చిరుతిండిగా ఉపయోగిస్తారు. ఎంతో కాలం నుంచి ఈ జ్యూసీ కబాబ్ సంప్రదాయంగా వస్తున్నప్పటికీ దీన్ని వెనిస్‌లో నిషేధించారు.

---

**పురపాలక సంఘాలు, కార్పొరేషన్ల పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికుల సంఘాల ప్రతినిధులతో రాష్ట్ర సచివాలయంలో మంత్రుల బృందం సమావేశం...**

అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక సంఘాలు, కార్పొరేషన్ల పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికుల సమ్మె నేపథ్యంలో వారి డిమాండ్లపై చర్చించేందుకు సంబందిత సంఘాల ప్రతినిధులతో మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమావేశమైన మంత్రుల బృందం.

– ఈ సమావేశంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ సలహాదారు(ప్రజా వ్యవహారాలు)సజ్జల రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ సలహా దారులు (ఉద్యోగుల) చంద్ర శేఖర రెడ్డి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు. ౖఅదే విధంగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ పరిధిలో పనిచేసే పలు కార్మిక సంఘాల ప్రతినిధులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

---

# జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవల్ని చేరువ చేసేందుకు శ్రీకారం చుట్టింది సీఎం జగన్ సర్కార్. ఇందులో భాగంగా గతేడాది నవంబర్, డిసెంబర్ నెలల్లో మొదటి విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిన నేపథ్యంలో ఈ కార్యక్రమం రెండో దశను ఈ రోజు నుండి నిర్వహించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సన్నద్ధమయ్యింది. 6 నెలల పాటు నిర్వహించే రెండోదశ కార్యక్రమంలో 13,945 ఆరోగ్య శిబిరాలను నిర్వహించేందుకు వైద్య ఆరోగ్య శాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. తొలిదశలో నిర్వహించిన కార్యక్రమంలో 12,423 ఆరోగ్య శిబిరాల్ని నిర్వహించడం ద్వారా 1,64,982 మంది పేషెంట్లను డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆస్పత్రులకు తరలించి వారికి ఉచిత వైద్య సేవల్ని అందించారు.

వైద్య ఆరోగ్యసేవల్ని అందించే విషయంలో ఏ ఒక్క గ్రామాన్నీ వదిలి పెట్టకూడదనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. అందుకే రెండోదశ కార్యక్రమానికి ఆరు నెలల వ్యవధిని నిర్దేశించింది. సీఎం వైఎస్ జగన్ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాధించేందుకు తొలిదశలో 50 రోజులకు పైగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో 60 లక్షల మందికి పైగా ప్రజలు ప్రయోజనం పొందారు. తొలిదశ కార్యక్రమంలో సిహెచ్వోలు/ఏఎన్ఎంలు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలలో 1,45,35,705 ఇళ్ళను సందర్శించి రోగులకు ఇంటి ముంగిటిలోనే 6,45,06,018 వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

### మూడు దశల్లో కార్యక్రమం..

తొలిదశ కార్యక్రమంలో నిర్వహించిన 12,423 ఆరోగ్య శిబిరాలలో 60,27,843 మంది ప్రజలు ఓపి సేవలు అందుకోగా, 1,64,982 మంది పేషెంట్లను ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆస్పత్రులకు




తరలించి ఉచిత వైద్య చికిత్సను అందించారు. దీంతో పాటు ఈ ప్రక్రియనంతా యాప్ ద్వారా పరిశీలించి పేషెంట్ల రవాణా, ఇతర ఖర్చుల నిమిత్తం రు.500 వైద్య ఆరోగ్య శాఖ అందజేసింది. జగనన్న ఆరోగ్య సురక్ష తొలిదశ కార్యక్రమం పూర్తి విజయవంతం కావటంతో రాష్ట్రంలోని అన్ని మండలాలు, పట్టణ ప్రాంతాలలో విస్తరించాలని నిర్ణయించారు. అందులో భాగంగా గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో రెండో దశ కార్యక్రమాన్ని 6 నెలల పాటు నిర్వహించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశించారు. రెండోదశ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని ఇళ్లల్లో ఉన్న దీర్ఘకాలిక రోగులు, గర్భవతులు, బాలింతలతో పాటు ప్రసవానంతర శిశు సంరక్షణ సేవలు, అన్ని వయస్సుల వారి ఆరోగ్య సమస్యలకు వైద్య సేవల్ని అందించనున్నారు.

రెండోదశ కార్యక్రమాన్ని మూడు సార్లుగా నిర్వహిస్తామని వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. మొదటి దశలో వైద్య శిబిరాల వివరాలను వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి తెలియజేస్తామని, రెండో దశలో ఆరోగ్యశిబిరాల నిర్వహణ, మూడో దశలో ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆస్పత్రులకు రిఫర్ చేసిన కేసుల ఫాలోఅప్ సేవల్ని అందచజేస్తారని వివరించింది. ఈ కార్యక్రమం మొదటి దశలో వాలంటీర్లతో పాటు ప్రజా ప్రతినిధులు ప్రతి ఇంటినీ సందర్శించి రెండోదశ ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల వివరాల్ని తెలియ చేస్తారని పేర్కొంది. ఆరోగ్య శిబిరం నిర్వహణ తేదీని ముందు ప్రతి వాలంటీరూ రెండుసార్లు ప్రతి ఇంటికి తిరిగి వివరాలను తెలియజేయాల్సి వుంటుంది. మొదటి సారి వైద్య శిబిర నిర్వహణకు 15 రోజుల ముందు, రెండోసారి శిబిర నిర్వహణ తేదీని గుర్తు చేసేందుకు మూడు రోజుల ముందు వాలంటీర్లు ఇళ్ళను సందర్శిస్తారు.

### జగనన్న ఆరోగ్య సురక్ష

పట్టణ ప్రాంతాలలోని వార్డు సచివాలయాలలో ప్రతి బుధవారం ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తారు. 6 నెలల వ్యవధిలో రాష్ట్రంలోని అన్ని మండలాలు, పట్టణాలలోని గ్రామ, వార్డు సచివాలయాలలో వైద్య సేవలందచేసే విధంగా ప్రణాళికను సిద్ధం చేసినట్లు వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. ప్రతి ఆరోగ్య శిబిరంలో ఇద్దరు స్పెషలిస్టు డాక్టర్లతో కలిపి కనీసం ముగ్గురు డాక్టర్లు, ఒక పారామెడికల్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్ బాధ్యతలు నిర్వహిస్తారు. ఈ మేరకు 6నెలల వ్యవధిలో 13,495 ఆరోగ్య శిబిరాల్ని నిర్వహిస్తారు. ఇందులో 10,032 శిబిరాలు గ్రామీణ ప్రాంతాల్లో, 3,922 శిబిరాలు పట్టణ ప్రాంతాలలో నిర్వహిస్తారు.

జనవరి నెలలోనే 3,583 శిబిరాలను నిర్వహించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాట్లు చేసింది. జగనన్న ఆరోగ్య సురక్ష రెండోదశ కార్యక్రమంలో వైద్య సేవలందించేందుకు జనరల్ మెడిసిన్ 543, గైనకాలజిస్ట్ లు 645, జనరల్ సర్జన్లు 349, ఆర్థోపెడిషియన్లు 345 మంది, ఇతర స్పెషలిస్టులు 378 మందిని సిద్ధం చేశామని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. వీరితో పాటు 2,545 మంది స్పెషలిస్టు డాక్టర్లు, 2743 మంది ఎంబిబిఎస్ డాక్టర్లు కూడా ఈ శిబిరాలలో భాగస్వామ్యులు అవుతారు. అలాగే కంటి పరీక్షల కోసం మొత్తం 562 మంది పారా మెడికల్ ఆప్తాలమిక్ అసిస్టెంట్లను కూడా సిద్ధం చేశారు. రెండో దశ ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలలో గ్రామీణ ప్రాంతాల కోసం 92 రకాల మందులు, పట్టణ ప్రాంతాల కోసం 152 రకాల మందులను సిద్ధం చేశామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీటితో పాటు అత్యవసర వినియోగం కోసం మరో 14 రకాల మందుల్ని, వైద్య పరీక్షల నిర్వహణ కోసం 7 రకాల కిట్లను కూడా సిద్ధంగా ఉంచామని వివరించారు. మూడో దశలో చేపట్టే ఫాలో అప్ సేవలలో ఫ్యామిలీ డాక్టర్, సిహెచ్ఓ, ఎఎన్ఎంలు భాగస్వాములవుతారు. వీరికి అవసరమైన మందుల్ని నేరుగా విలేజ్ క్లినిక్ లకు పంపుతామని అక్కడ ఎఎన్ఎం, సిహెచ్ఓలు రోగులకు వారి ఇళ్ల వద్ద అందజేసి ఎలా వాడాలన్నది చెప్తారు.

### ఆరోగ్య సురక్ష రెండో దశ కార్యక్రమాలు..

జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశ కార్యక్రమ ప్రచారం 02.01.2024తేదీన ప్రారంభం వైద్య శిబిర నిర్వహణకు 15 రోజుల ముందు ఒకసారి, మూడు రోజుల ముందు రెండోసారి వాలంటీర్లు ఇళ్లను సందర్శించి వివరాలను తెలియజేస్తారు.

గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య శిబిరాలు 02.01.2024వ తేదీన ప్రారంభమవుతాయి.

పట్టణ ప్రాంతాలలో ఆరోగ్య శిబిరాలు 03.01.2024వ తేదీన ప్రారంభమవుతాయి.







# 2024లో బ్యాంక్ సెలవులు..

జనవరి 1- సోమవారం. నూతన ఏడాది. దేశవ్యాప్తంగా అన్ని బ్యాంకులకు సెలవు.
జనవరి 11- గురువారం. మిషినరీ డే. మిజోరంలోని బ్యాంక్లకు సెలవు.
జనవరి 12- శుక్రవారం. స్వామి వివేకానంద జయంతి. పశ్చిమ్ బెంగాల్లోని బ్యాంక్లకు సెలవు.
జనవరి 13- శనివారం. లోహ్రి. పంజాబ్తో పాటు ఇతర రాష్ట్రాల్లోని బ్యాంక్లకు సెలవు.
జనవరి 14- ఆదివారం. సంక్రాంతి. వివిధ రాష్ట్రాల్లోని బ్యాంక్లకు సెలవు.
జనవరి 15- సోమవారం. సంక్రాంతి. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని బ్యాంక్లకు సెలవు.
జనవరి 16- మంగళవారం. తుసి పూజ. పశ్చిమ్ బెంగాల్- అసోంలోని బ్యాంక్లకు సెలవు
జనవరి 17- బుధవారం. గురు గోవింద్ సింగ్ జయంతి. వివిధ రాష్ట్రాల్లోని బ్యాంక్లకు సెలవు.
జనవరి 23- సోమవారం. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి. వివిధ రాష్ట్రాల్లోని బ్యాంక్లకు సెలవు.
జనవరి 25- గురువారం. స్టేట్ డే. హిమాచల్ ప్రదేశ్లోని బ్యాంక్లకు సెలవు.
జనవరి 26- శుక్రవారం. రిపబ్లిక్ డే. దేశవ్యాప్తంగా అన్ని బ్యాంక్లకు సెలవు.
జనవరి 27- శనివారం. నాలుగో శనివారం. అన్ని బ్యాంక్లకు సెలవు.
జనవరి 31- బుధవారం. మి-దామ్-మే- ఫి. అసోంలోని బ్యాంక్లకు సెలవు.
ఫిబ్రవరిజి
ఫిబ్రవరి 10- శనివారం. రెండో శనివారం. బ్యాంక్లకు హాలిడే..
ఫిబ్రవరి 15- గురువారం. లుయి- గాయ్-మి. మణిపూర్లోని బ్యాంక్లకు సెలవు.
ఫిబ్రవరి 19- సోమవారం. శివాజి జయంతి. మహారాష్ట్రలోని బ్యాంక్లకు సెలవు.
ఫిబ్రవరి 24- శనివారం. నాలుగో శనివారం.
మార్చ్..
మార్చ్ 8- శుక్రవారం. మహా శివరాత్రి. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
మార్చ్ 12- మంగళవారం. రమాదాన్ ప్రారంభం (ఇంచుమించుగా)
మార్చ్ 23- శనివారం. భగత్ సింగ్ మార్టీడమ్ డే. వివిధ రాష్ట్రాల్లోని బ్యాంక్లకు సెలవు.
మార్చ్ 25- సోమవారం. హెూలీ పండుగ. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
మార్చ్ 29- శుక్రవారం. గుడ్ ఫ్రైడే. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
ఏప్రిల్..
ఏప్రిల్ 9- మంగళవారం ఉగాది. తెలుగు రాష్ట్రాలకు సెలవు.
ఏప్రిల్ 10- బుధవారం. ఈద్ ఇల్ ఫితర్. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
ఏప్రిల్ 13- రెండో శనివారం.
ఏప్రిల్ 14- ఆదివారం బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి.
ఏప్రిల్ 17- బుధవారం శ్రీరామ నవమి. అన్ని బ్యాంక్లకు సెలవు.
ఏప్రిల్21- ఆదివారం. మహావీర్ జయంతి.
ఏప్రిల్ 27- నాలుగో శనివారం.
మే నెల..
మే 1- బుధవారం మే డే. మహారాష్ట్ర డే. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
మే 8- బుధవారం. రవీంద్రనాథ్ టాగూర్ జయంతి. పశ్చిమ్ బెంగాల్లోని బ్యాంక్లకు సెలవు.
మే 11- రెండో శనివారం.
మే 25- నాలుగో శనివారం.
జూన్ ..
జూన్ 8- రెండో శనివారం.
జూన్ 9- ఆదివారం.
జూన్ 10- సోమవారం. గురు అర్జున్ దేవ్ మార్టీడమ్ డే. పంజాబ్లోని బ్యాంక్లకు సెలవు.
జూన్ 15- శనివారం. వైఎంఏ డే. మిజోరంలోని బ్యాంక్లకు సెలవు.
జూన్ 16- ఆదివారం. ఈద్ అల్ అదా. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
జూన్ 22- రెండో శనివారం.
జులై..
జులై 6- శనివారం. ఎంహెచ్ఏపీ డే. మిజోరం బ్యాంక్లకు సెలవు.
జులై 13- రెండో శనివారం.
జులై 14- ఆదివారం.
జులై 17- బుధవారం. మొహర్రం. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
జులై 27- నాలుగో శనివారం.
జులై 31- బుధవారం. హరియాణా- పంజాబ్ బ్యాంక్లకు సెలవు.%o
%ఆగస్టు..
ఆగస్టు 10- రెండో శనివారం.
ఆగస్టు 15- గురువారం. స్వాతంత్ర్య దినోత్సవం.
ఆగస్టు 19- సోమవారం. రాఖీ. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
ఆగస్టు 24- నాలుగో శనివారం.
ఆగస్టు 26- సోమవారం. కృష్ణాష్టమి. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
సెప్టెంబర్..
సెప్టెంబర్ 7- శనివారం. వినాయక చవితి. అన్ని బ్యాంక్లకు సెలవు.
సెప్టెంబర్ 8- ఆదివారం.
సెప్టెంబర్ 13- శుక్రవారం. రామ్దేవ్ జయంతి. రాజస్థాన్లోని బ్యాంక్లకు సెలవు.
సెప్టెంబర్ 14- శనివారం. ఓనమ్. కేరళ బ్యాంక్లకు సెలవు.
సెప్టెంబర్ 14- రెండో శనివారం.
సెప్టెంబర్ 15- ఆదివారం.
సెప్టెంబర్ 16- సోమవారం. ఈద్ ఇ మిలాద్. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
సెప్టెంబర్ 17- మంగళవారం. ఇంద్రా జాత్రా. సిక్కింలోని బ్యాంక్లకు సెలవు.
సెప్టెంబర్ 18- బుధవారం. శ్రీ నారాయణ గురు జయంతి. కేరళ బ్యాంక్లకు సెలవు.
సెప్టెంబర్ 21- శనివారం. శ్రీ నారాయణ గురు సమాధి. కేరళ బ్యాంక్లకు సెలవు.
సెప్టెంబర్ 23- సోమవారం. హిరోస్ మార్టీడమ్ డే. హరియాణా బ్యాంక్లకు సెలవు.
సెప్టెంబర్ 28- నాలుగో శనివారం.
అక్టోబర్..
అక్టోబర్ 2- బుధవారం మహాత్మా గాంధీ జయంతి. అన్ని బ్యాంక్లకు సెలవు.
అక్టోబర్ 10- గురువారం. మహా సప్తమి. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
2024 : అక్టోబర్ 11- శుక్రవారం. మహా అష్టమి. దాదాపు అన్ని బ్యాంక్లకు సెలవు.
అక్టోబర్ 12- రెండో శనివారం. మహా నవమి. (విజయ దశమి తేదీలపై క్లారిటీ లేదు)
అక్టోబర్ 26- నాలుగో శనివారం.
అక్టోబర్ 31- గురువారం. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి. గుజరాత్లోని బ్యాంక్లకు సెలవు.
నవంబర్లో ఇలా..
నవంబర్ 1- శుక్రవారం. స్థానిక పండుగలు. హరియాణా, పుదుచ్చెరి, కేరళ, కర్ణాటకలోని బ్యాంక్లకు సెలవు.
నవంబర్ 2- శనివారం. సంవత్ న్యూ ఇయర్. వివిధ రాష్ట్రాల్లోని బ్యాంక్లకు సెలవు.
నవంబర్ 7- ఛత్ పూజ. బిహార్లోని బ్యాంక్లకు సెలవు.
నవంబర్ 9- రెండో శనివారం.
నవంబర్ 15- శుక్రవారం. గురు నానక్ జయంతి. పంజాబ్లోని బ్యాంక్లకు సెలవు.
నవంబర్ 16- రెండో శనివారం.
నవంబర్ 18- సోమవారం. కనకదాస జయంతి. కర్ణాటకలోని బ్యాంక్లకు సెలవు.
నవంబర్ 23- నాలుగో శనివారం.
డిసెంబర్లో ఇలా..
డిసెంబర్ 14- రెండో శనివారం.
డిసెంబర్ 25- బుధవారం. క్రిస్మస్. అన్ని బ్యాంక్లకు సెలవు.
డిసెంబర్ 28- నాలుగో శనివారం.

Ayurvedic Consultation Dr. Viswanath

9393990138

Post your ad on rajadhanivartalu.com

9440662699

## చినకాకాని- నూతన టీడీపీ కార్యాలయం ప్రారంభోత్సవం

- పెద్ద ఎత్తున పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు
- చినకాకాని గ్రామంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందకరం
- వచ్చే ఎన్నికలలో నారా లోకేష్ను అఖండ మెజార్టీతో గెలిపించాలి
- నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య



**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్,** మంగళగిరి రూరల్: టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసికట్టుగా పనిచేసి 2024లో నారా లోకేష్ను భారీ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య కోరారు. మంగళగిరి మండలం చినకాకానిలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ టీడీపీ కార్యాలయంను నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య నాయకులతో కలిసి సోమవారం ప్రారంభించారు.

అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.గ్రామస్తులు, పార్టీ శ్రేణులకు స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం నందం అబద్దయ్య మాట్లాడుతూ చినకాకాని గ్రామంలో పార్టీ ఆఫీస్ ఏర్పాటు చేయడం అనేది ఎంతో ఆనందకరం అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటేనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో నారా లోకేష్ ఇప్పటికే సంక్షేమ కార్యక్రమాల ద్వారా మంగళగిరి ప్రజలకు భరోసా కల్పించారని, గెలిచిన తర్వాత మంగళగిరిని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి రూరల్ అధ్యక్షులు తోట పార్థసారథి, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, చినకాకాని గ్రామ పార్టీ అధ్యక్షులు గుమ్మా హరిబాబు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పలగాని నాగబాబు, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకట్రావు, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయ సత్య, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి అబ్దుల్ మజీద్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, మాజీ సర్పంచ్ పొన్నేకంటి సాంబశివరావు, మాజీ ఎంపీటీసీలు గుర్రం నరసింహారావు, కుక్కమళ్ళ శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుంకర రఘుపతిరావు, మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్, పార్లమెంట్ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కొప్పకుల ఓంకార్, సంకా బాలాజీ గుప్త, గోవాడ రవి, మన్నెం శ్రీనివాసరావు, మల్లవరపు కోటేశ్వరరావు, నక్కా సాంబశివరావు, కోనంకి శ్రీనివాసరావు, ఆకురాతి సాంబశివరావు, చాగర్లమూడి నరేంద్రబాబు, కంకణాల సుధీర్ బాబు, ఈపూరు మరియదాసు, రామినేని చంద్రశేఖర్, చెరుకుపల్లి నరేష్, గడ్డిపాటి గౌతం ఆర్థల నాగేశ్వరరావు, సంగనపల్లి యేసు రత్నం, కఠారి ప్రసాద్, మర్రి గోపి, గుర్రం శ్రీనివాసరావు, సుంకర రామారావు, లింగినేని శ్రీనివాసరావు, కఠారి నందు, కఠారి జేసుదాసు, పొన్నేకంటి రాధాకృష్ణమూర్తి, యెండూరి సత్యనారాయణ, కఠారి జోజి తదితర గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంగళగిరి-చేనేత మహిళలకు ఆరో విడత రాట్నాల పంపిణీ



- మంగళగిరిలో చేనేత మహిళలకు ఆరో విడత నూలువడికే రాట్నాల పంపిణీ
- నారా లోకేష్ ఆర్థిక సహకారంతో ఆధునాతన రాట్నాలు పంపిణీ
- చేనేతకు చేయూత కార్యక్రమంలో భాగంగా 100 మంది చేనేత మహిళ లబ్ధిదారులకు నూలువడికే రాట్నాలు పంపిణీ
- స్థానిక నాయకులతో రాట్నాలు పంపిణీ చేయించిన నారా లోకేష్

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్,** మంగళగిరి టౌన్: చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మహిళలకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేనేతకు చేయూత పేరుతో అధునాతన నూలువడికే రాట్నాలను ఉచితంగా అందజేస్తున్నారని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య అన్నారు. చేనేతకు చేయూత కార్యక్రమంలో భాగంగా ఆరో విడతలో 10,11 21, 22, 27, వార్డులకు చెందిన 100 మంది చేనేత మహిళలకు శుక్రవారం మంగళగిరి పట్టణం రత్నాల చెరువులోని శ్రీ భావనాఋషి స్వామి వారి గుడి వద్ద పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు రాట్నాలు పంపిణీ చేశారు. రాట్నాలు అందుకున్న మహిళలు నారా లోకేష్కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా నందం అబద్దయ్య మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో టీడీపీ-జనసేన పొత్తుతో నారా లోకేష్ భారీ మేజార్టీతో గెలవబోతున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం నారా లోకేష్ 27 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, అధికారంలోకి రాగానే వీటితో పాటు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తారని చెప్పారు. ఒక విజన్తో మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని నారా లోకేష్ ప్రణాళికలు రూపొందించుకున్నట్లు తెలిపారు. చేనేతలను జగన్మోహన్ రెడ్డి మోసం చేస్తున్నాడని ఆరోపించారు. జగన్ అసమర్థత వల్ల 60 మంది చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. టీడీపీ పాలనలో అమలుచేసిన చేనేత పథకాలను సీఎం జగన్ నిలిపి వేశారన్నారు. చంద్రన్న హయాంలో నూలు, రంగులపై సబ్సిడీ, చేనేత సహాయ నిధి, పొదుపు నిధి, రంగుల కోసం రూ.25 కోట్లు, మూలధనం కింద రూ. 30 కోట్లు, మర మగ్గాలకు 50 శాతం రాయితీ కోసం రూ.80 కోట్లుఖర్చు చేశారన్నారు. 50 ఏళ్లు దాటిన చేనేత కార్మికులకు రూ.2వేలు చొప్పున 1.11లక్షల మందికి పెన్షన్ ఇచ్చినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం నేతన్న నేస్తం లక్ష మందికి రూ.24 వేలు చేతిలో పెట్టి చేనేతలను మోసం చేస్తున్నారని విమర్శించారు. మంగళగిరిలో 2వేల 500మంది చేనేత కార్మికులు ఉండగా వీరిలో సొంత మగ్గాలు ఉన్న 400 మందికి మాత్రమే నేతన్న నేస్తం సాయం అందించి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు కాంద్రు శ్రీనివాసరావు,
రాష్ట్ర కృష్ణబలిజ సాధికార సమితి సభ్యులు అన్నం నాగబాబు, రాష్ట్ర పద్మాశాలి సాధికార సమితి మీడియా కోఆర్డినేటర్ తిరువీధుల బాపనయ్య, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మ రావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పడవల మహేష్, గుంటూరు పార్లమెంట్ పద్మశాలి సాధికార కమిటీ సభ్యులు వంగర పెద లక్ష్మయ్య, జంజనం వెంకట సుబ్బారావు, గుంటూరు పార్లమెంట్ సగర సాధికార సమితి అధ్యక్షులు పందేటి తిరుపతయ్య, పట్టణ బీసీ అధ్యక్షులు వాకా మాధవరావు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సుభానీ, గోసాల రాఘవ, డాక్టర్ మునగపాటి వెంకటేశ్వరరావు, సంకా బాలాజీ గుప్త, చిలకా వెంకటేశ్వరరావు, విన్నకోట శ్రీనివాసరావు, షేక్ హుస్సేన్(కొత్తపేట), వంగర రమేష్, బలభద్ర రమేష్, జోన్నాదుల బాలకృష్ణ, ఒడిశా నరేష్, దివి లక్ష్మి, సింహాద్రి బేబిరాణి, ఒడిశా సురేష్, దామర్ల చంద్రం, తోకల బాలాజీ, గంటా దుర్గాప్రసాద్, బొడ్డు వెంకటేశ్వర్లు, ఇమంది చిన్ని కృష్ణ, బిట్రా నాగరాజు, అందె వీరాస్వామి, కొల్లి శ్రీను, బూదాటి శ్రీను, వంగర హనుమాన్, తుమ్మా మోహన్ రంగా, హనుమాల శివన్నారాయణ, అవ్వారు సుబ్బారావు, దివి పిచ్చియ్య, తదితరులు పాల్గొన్నారు.

BUY OR SELL RAJADHANI AMARAVATI PLOTS, CALL 9440662699

## గంజా - మహిళలపై పెచ్చురిల్లిన అత్యాచారాలు

- విచ్చలవిడి డ్రగ్స్, గంజా కారణంగానే మహిళలపై పెచ్చురిల్లిన అత్యాచారాలు
- వంగలపూడి అనిత

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** 17 ఏళ్ల మైనర్ దళిత బాలిక గ్యాంగ్ రేప్కి గురైంది. గతంలో రాజమండ్రిలో ఇదే రకంగా దళిత యువతి అత్యాచారానికి గురైంది. సీఎం జగన్మోహన్ రెడ్డి నివాసానికి సమీపంలో మరో దళిత యువతిని తనకు కాబోయే భర్త ముందే గ్యాంగ్ రేప్ చేశారు. ఈ గ్యాంగ్ రేప్లో ముద్దాయిగా ఉన్న వెంకట్ రెడ్డిని ఇప్పటికీ అరెస్టు చేయలేదు. రాష్ట్రంలో మహిళల మాన ప్రాణాలకు రక్షణ లేని దుస్థితి ఏర్పడింది.

గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా లభ్యం కావడం, కల్తీమద్యంతో మతి చెడి ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారు. ఈ ప్రభుత్వం అనుకూలంగా ఉంటుందనే భరోసాతో వైసీపీ అనుకూల రౌడీ గ్యాంగ్లు పెచ్చుమీరిపోతున్నాయి. ఫలితంగా రాష్ట్రంలో అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. రాష్ట్రంలోని మహిళల మాన ప్రాణాలకు రక్షణ కావాలంటే జగన్ రెడ్డిని సాగనంపాలి. రాష్ట్రంలోని మహిళలంతా అపర కాళికలై జగనాసురుడి పీడ వదిలించుకోవాలి.

## అబద్దాల పునాదులపై...

- పెన్షన్లపై ఇంకెన్నాళ్లీ నీతిమాలిన రాతలు అబద్దాల పునాదులపై ఎల్లకాలం బతకలేరని జగన్ రెడ్డి గుర్తించాలి
- రూ.3వేల హామీపై మాట తప్పి ఒక్కొక్కరికి రూ.30వేలు ఎగనామం పెట్టిన జగన్ రెడ్డి
- కింజరాపు అచ్చెన్నాయుడు

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** నిజం చెబితే తల వేయిముక్కలవుతుందనే శాపం జగన్ రెడ్డిని వేధిస్తున్నట్లుంది. నోరు తెరిస్తే అబద్ధం చెప్పడం తప్ప ఒక్క రోజు కూడా నిజాలు మాట్లాడడం లేదు. అధికారంలోకి వస్తే రూ.3వేలు పెన్షన్ ఇస్తానన్న అదే నోటితో అధికారంలోకి వచ్చీ రాగానే ఏటా పెంపు అంటూ మాట మార్చి ఒక్కొక్కరికి రూ.30వేలు ఎగనామం పెట్టారు. ఇప్పుడు పెన్షన్ దారులకు లేఖలో కూడా అవే పచ్చి అబద్దాలు చెప్తున్నాడు. చంద్రబాబు అధికారంలోకి వచ్చే నాటికి రూ.200 ఉన్న పెన్షన్ 2019 నాటికి రూ.2000 చేశారు. అంటే ఐదేళ్లలో రూ.1800 పెంచారు. పెన్షన్ లబ్దిదారుల సంఖ్య 34 లక్షల నుండి 54.25 లక్షలకు పెంచారు. జగన్ రెడ్డి ఇప్పటి వరకు పెంచింది రూ.750 మాత్రమే అయినా సిగ్గులేకుండా ఉద్దరించానని చెప్పుకుంటున్నాడు.

చంద్రబాబు హయాంలో పెన్షన్ మొత్తాన్ని ఎక్కడైనా తీసుకునే అవకాశముంటే, ఇప్పుడు కేవలం 15కి.మీల పరిధిలోనే ఉండాలంటూ సిగ్గులేకుండా జీవోలిచ్చారు. ఒకే కుటుంబంలో ఒకరికి మాత్రమే నంటూ లబ్దిదారులకు నోటీసులిచ్చిన దుర్మార్గ పాలన జగన్ రెడ్డిదే. చంద్రబాబు ఐదేళ్లలో రూ.7లక్షల కోట్ల బడ్జెట్ మాత్రమే ఉన్నప్పటికీ 20 లక్షల మందికి కొత్తగా పెన్షన్లు ఇచ్చి, పెన్షన్ మొత్తాన్ని కూడా రూ.1800 వరకు పెంచారు. రూ.12లక్షల కోట్లకు పైగా బడ్జెట్ ఖర్చు చేసిన జగన్ రెడ్డి ఐదేళ్లలో కొత్తగా ఇచ్చిన పెన్షన్లు 10 లక్షలు మాత్రమే. చరిత్రలో తొలిసారిగా కిడ్నీ, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి బాధితులకు పెన్షన్లు మంజూరు చేసింది చంద్రబాబే. గిరిజనులకు, కల్లుగీత కార్మికులు, డప్పు కళాకారులు, మత్స్యకారులు, చెప్పులు కుట్టేవారికి 50 ఏళ్లకు పెన్షన్ చేసిందీ చంద్రబాబే.

చంద్రబాబు ట్రాన్స్ జెండర్లకు కూడా పెన్షన్లు మంజూరు చేస్తే.. జగన్ రెడ్డి రద్దు చేయడం వాస్తవం కాదా? అధికారంలోకి రావడానికి అబద్దాలను నమ్ముకున్నారు. అధికారంలోకి వచ్చాక కూడా అవే పచ్చి అబద్దాలు వల్లిస్తున్నారు. జగన్ రెడ్డి చెప్పే అబద్దాలను నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని గుర్తుంచుకోవాలి.



# RAJADHANI CLASSIFIEDS Ad. Call

## 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎఫ్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699





# మళ్లీ బిజీ అవుతున్న - నిత్యామీనన్!

ఆ మధ్య కాస్త నిదానించిన నిత్యామీనన్ గత ఏడాది 'తిరు' సినిమాతో మళ్లీ జూలు విదిల్చింది. అటు తమిళంలో, ఇటు తెలుగులో మంచి హిట్ అందుకుంది. దాదాపు తన కెరీర్ ముగిసిందని అందరూ అనుకుంటున్న సమయంలో వచ్చిన 'తిరు' నిత్యామీనన్ కి మళ్లీ పెద్ద బ్రేక్‌గా నిలిచిందని చెప్పక తప్పదు. ఆ తర్వాత 'కుమారి శ్రీమతి' వెబ్‌సిరీస్ కూడా తనకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ప్రస్తుతం తమిళంలో జయం రవి హీరోగా తను నటిస్తున్న చిత్రం 'కాదలిక్క నేరమిల్లై'. 60ఏళ్ల క్రితం ఇదే పేరుతో తమిళంలో ఓ చిత్రం రూపొందింది. ఆ సినిమా ఇప్పటికీ అక్కడ క్లాసిక్. ఆ పేరుతో ఇప్పుడు సినిమా చేయడం అంటే నిజంగా సాహసమే. ఉదయ్‌నిధి స్టాలిన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆయన భార్య కిరుతిగ ఉదయ్‌నిధి దర్శకురాలు. ఈ సినిమా గురించి నిత్యామీనన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'మణిరత్నం 'ఓకే కణ్మని' తర్వాత నేను చేస్తున్న పూర్తిస్థాయి ప్రేమకథ ఇది. ఇందులో పాత్ర చాలా భిన్నంగా ఉంటుంది. కురితిగ అద్భుతమైన దర్శకురాలు. తను నా పాత్రను తీర్చిదిద్దిన తీరు అద్భుతం.

ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేశాం. బహుశా సమ్మర్‌లో విడుదల ఉండొచ్చు. నేను మాత్రం ప్రేక్షకుల మధ్యలో కూర్చొని ఈ సినిమా చూస్తా' అని చెప్పుకొచ్చింది నిత్యామీనన్









Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2019/77985, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan